# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 163 పేజీలు - 8 బుధవారం 07 మే 2025


## పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘోర ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

**తొలి అక్షరం/కతిహార్:** బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కతిహార్ జిల్లాలో కారు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గాయపడ్డారని పోలీసులు మంగళవారం తెలిపారు. సోమవారం మధ్య రాత్రి బాధితులు పెళ్లి నుంచి తిరిగి వస్తుండగా సమేలి బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులందరూ సుపాల్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు. "సమేలి బ్లాక్ ఆఫీస్ సమీపంలోని NH-31పై ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను వారు ప్రయాణిస్తున్న SUV ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో అందరూ పురుషులే ఉన్నారు" అని కతిహార్ ఎస్పీ వైభవ్ శర్మ తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపామని, ఈ సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు.



## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

### ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై

# సీఎం సమీక్ష !



**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** తెలంగాణలో రాబోయే 50 సంవత్సరాల అవసరాలను తీర్చడానికితగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఇతర రోడ్లు, జంక్షన్లు వాటి మధ్య కనెక్టివిటీని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను సమీక్షించిన ముఖ్యమంత్రి, పలు మార్పులను సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అంశాలపై రోడ్లు, భవనాలు శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం,

వివరాలు 2లో

# పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 06:** పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖండ్‌లోని రాంచీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం

వివరాలు 2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ముక్కు సూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగిపోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించి నట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు

వివరాలు 2లో



### హోంశాఖ ఆదేశాలతో

# నేడు మాక్ డ్రిల్

**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహణ**

**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం

వివరాలు 2లో

### కాంగ్రెస్ ఖేల్ ఖతం..

# దుకాణం బంద్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



**తొలి అక్షరం/రాజన్నసిరిసిల్ల,మే6:** ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు. సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్,

వివరాలు 2లో



## సీఎం రేవంత్‌కు సరస్వతీ పుష్కరాల ఆహ్వానం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల ఆహ్వానం అందింది. పుష్కరాల్లో పాల్గొనా ల్సిం దిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ ఆహ్వానం అందిం చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి జూబ్లీ హిల్స్ నివాసంలో మంగళవారం రాత్రి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎ మ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కి మంత్రి ఆహ్వానం అందించారు. ఈనెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పా టు జరిగే భూపాలపల్లి జిల్లా కాళే శ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా చేస్తున్న ఏర్పాట్ల గురించి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడి గి తెలుసుకున్నారు.

### రేవంత్ రెడ్డివి దివాళాకోరు

# రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు-చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా

వివరాలు 2లో

### బిఆర్ఎస్ అభివృద్ధి

# గాలి బుడగ

- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల



**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా

వివరాలు 2లో

## ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై సీఎం సమీక్ష !

(మొదటి పేజీ తరువాయి)

జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపా ట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు. శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలని, ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని సీఎం అధికా రులకు తెలిపారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీ య రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యా మ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. రహదా రులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## హోంశాఖ ఆదేశాలతో నేడు మాక్ డ్రిల్

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు. ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు– 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ– డ్రిల్ నిర్వహించనున్నారు.

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

### - బిఆర్ఎస్ లాగా బుకాచిచడం రాదు
### - ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పు లకు నెలకు రూ.7 వేల కోట్లు– కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించు కున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శిం చారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభ లో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి పేర్కొన్నారు.

## సియుఇటి- యుజి పరీక్షలు వాయిదాకు మొగ్గు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే6:** సియుఇటి – యుజి పరీక్షలను వాయిదా వేయాలని నేషనల్ –టె–స్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) భావిస్తున్నట్లు– సంబంధిత వర్గాలు మంగళవారం ప్రకటించాయి. షెడ్యూల్ ప్ర కారం ఈ పరీక్షలు మే 8 నుండి జూన్ 1 వరకు, భారత్ సహా వివిధ దేశాలలో పలు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది. సమన్వయ సమస్యల కారణంగా వాయిదా వేసినట్లు– సమాచారం. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి వుందని ఆ వర్గాలు తెలిపాయి. యూనివర్శిటీ–ల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తుంది. నీట్ తర్వాత, దేశంలోనే ఇది రెండవ అతిపెద్ద ప్రవేశపరీక్ష. భారతదేశంలోని కేంద్ర, రాష్ట్ర, డీమ్డ్ మరియు ప్రైవేట్ యూనివర్శిటీ–ల్లో ప్రవేశం కోసం ప్రతి ఏడాది సుమారు 13 లక్షలకు పైగా విద్యార్థులు సియుఇటి పరీక్షల కోసం నమోదు చేసుకుంటారు.

## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు సూటి మనిషి

(మొదటి పేజీ తరువాయి)

తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు– స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా. మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవు పలికారు. ఉద్యో గుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నిం చారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమా నపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు–న్నావా కేటీ–ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు– అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు– కాదు.. రూ.27 కోట్లే. కేటీ–ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చెప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు

## ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్,మే6:** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమ స్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామ ని చెప్పారు. కారుణ్య నియామకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూల ంగా స్పందించారని అన్నారు. ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.



## ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ శ్రీదేవి అధ్యక్షతన వేసవి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం







**తొలి అక్షరం/దంతాలపల్లి మే 06:** మే 06 వ తేదీన మంగళవారం రోజున జెడ్పి హెచ్ ఎస్ ముప్పారం కలాన్ పాఠశాలలో సమ్మర్ క్యాంపు(వేసవి శిక్షణా" తరగతుల)ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , ఎంఈఓ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించడమైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలలో ప్రతిష్టాత్మకంగా సమ్మర్ క్యాంపు(వేసవి శిక్షణా తరగతులు) ప్రవేశపెట్టినదనీ,విద్యార్థులు చదువుతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల పట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలనీ,ఇంకా ఈ సమ్మర్ క్యాంపులో ఇండోర్ గేమ్స్, ఆటలు,పాటలు,ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్,బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్,ఆర్ట్,పెయింటింగ్, డ్రాయింగ్, సైన్స్ ప్రయోగాలు, కుట్లు మరియు అల్లికలు ధ్యానం,యోగా తదితర విషయాలపట్ల అవగాహన కల్పిస్తారనీ అన్నారు. క్యాంపు 6-5-25 నుండి 20-5-25 వరకు 15 రోజులు నిర్వహించడం జరుగుతుందని, గ్రామం లోని అందరు విద్యార్థులు దీనిని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి తహసీల్దార్ సునీల్ రెడ్డి,AAPC చైర్మన్ సరిత, పాఠశాల ఇంచార్జి శంకరయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- మే 20వ తారీకు జరిగే సమ్మెను జయప్రదం చేయండి
- డాక్టర్ ధరం సోత్ సాగర్ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది
- సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న
- ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు మాధ కర్ణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 6:** మంగళవారం మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ ధర్మసోత్ సాగర్ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.తదనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు మాధ కర్ణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారానికి వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుంది. ఎంతో కష్టపడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా అమలు చేయడానికి మరింత వేగవంతం చేస్తుంది లేబర్ కోడ్లు అమలు అయితే ఆశా వర్కర్లు ప్రభుత్వాల దయదాక్షిణ్యముల మీద ఆధారపడి బ్రతకవలసిన స్థితి వస్తుంది. అంతేకాకుండా వైద్యరంగంలో కార్పొరేట్ శక్తులను భాగస్వామ్యం చేసి ఆశా వర్కర్లకు కనీస వేతనాన్ని కూడా అమలు చేయలేదు. అంతేకాకుండా ఎన్ హెచ్ ఎం కు బడ్జెట్ను తగ్గించి నిర్వీర్యం చేయాలని చూస్తుంది. అలాగే ఆశా వర్కర్లకు 29 కార్మిక చట్టం పరిధిలో ఆశ వర్కర్లను తీసుకురావాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 20వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెను నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని ఈ సమ్మెలో సిఐటియు అనుబంధ సంఘమైనటువంటి ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, సునీత, సరిత, లక్ష్మీ, సావిత్రి,సునీత, రమ్య, రమా, జ్యోతి, గీత,సావిత్రి, సుభద్ర,సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సిఏ సమ్మర్ క్రికెట్ క్యాంప్

- మే 8 నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 6:** అజయ్ సారధి రెడ్డి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యు డి సి ఏ సహకారంతో మే 8 సాయంత్రం 4 గంటలకు కంకర బోర్డ్ లోని కృష్ణవేణి కిడ్స్ స్కూల్ ప్రక్కనగల క్రికెట్ కోచింగ్ క్యాంప్ కేంద్రంలో ప్రారంభమవుతుందని, మహబూబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి అండర్ 14,అండర్ 16, అండర్ 19 వయస్సు ఏజ్ గ్రూపులకు సంబంధించిన క్రికెట్ క్రీడాకారులు ఈ క్యాంపులో పాల్గొనుటకు అర్హులు వీరందరూ హెచ్సీఏ మే 2 నుండి వాచి భారత నిజాలు కూడా మే 5 వరకు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు హెచ్ సి ఏ అవకాశం కల్పించినది. హెచ్సీఏ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నవారు. మాత్రమే పాల్గొనవలెను వివరాలకు ప్రధాన కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్ సంప్రదించగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారథి రెడ్డి, అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్ మెతుకు కుమార్, తోట వినయ్, రావుల నవీన్ రెడ్డి, క్రీడాకారులు అనిర్వేశ్, ధర్మచరణ్ రెడ్డి, జయనీల్ హర్ష తదితరులు పాల్గొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9866479666, 9885267524.

# రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహారాజు వర్ధంతి

**తొలి అక్షర/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 6:** తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో మహానేత భారతదేశంలో మొట్టమొదటి రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహారాజు వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ కోర్టు ముందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తప్పట్ల వీరన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు , ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, అలాగే కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డల రామ్మూర్తి తదితరులు పాల్గొని వారికి నివాళులర్పించారు.



# మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

- యుపిఎస్‌సి - సిసాట్- 2026 పరీక్ష కోసం 2025-26 విద్యా సంవత్సరమునకు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 6:** మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ద్వార యూపీఎస్సీ - సి సాట్, 2026 పరీక్ష కోసం 2025-26 విద్యా సంవత్సరమునకు (100) తెలంగాణకు చెందిన మైనారిటీ అభ్యర్థులకు (ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు మరియు పార్శీలు) ఉచిత శిక్షణ అందించబడునని, ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమ ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5% సీట్ల కేటాయించబడునని జిల్లా మైనారిటీ శాఖ అధికారి బి. శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ.5.00 లక్షలకు మించకుండా, హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెనని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉండునన్నారు. యూపీఎస్సీ ( సి సాట్ 2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల నుండి ఆన్లైన్ http://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా తేది:01.05.2025 నుండి దరఖాస్తులు స్వీకరించబడునన్నారు.దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేదీ: 24.05.2025 మరియు స్క్రీనింగ్ టెస్ట్ ప్రవేశ పరీక్షా తేదీ: 05.06.2025న ఉదయం 10:30 నుండి సాయంత్రం 12:30 గంటల వరకు జిల్లా కేంద్రము లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించబడునన్నారు. ఇతర వివరములకు 040-23236112 కార్యాలయ సమయములలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల పని దినాలలో సంప్రదించగలరన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలి
- కర్రే గుట్టల ప్రాంతాల్లో ఉన్న సాయుధ బలగాలను యుద్ధ ప్రాతిపదికన ఉపసంహరించాలి
- ఆదివాసీలపై హత్యాకాండ దాడులను నిలిపివేయాలి
- వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో బి విజయసారథి, గుణగంటి రాజన్న, సనప పొమ్మయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, బుర్ర ఆనంద్, కొత్తపల్లి రవి, కంచ వెంకన్నలు డిమాండ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో 6:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆఫీస్ వీరభవన్ లో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ ఎమ్మెల్యే న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ ఎం సిపిఐ యు ల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణగంటి రాజన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య, సిపిఐ ఎమ్మెల్ న్యూడెమోక్రసీ వైకే వర్గం నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ బుర్ర ఆనంద్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తపల్లి రవి, ఎం సి పి ఐ యు కంచ వెంకన్న లు మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మావోయిస్టులను అణిచివేస్తామని పేరుతో ఆపరేషన్ కగార్ పేరిట దేశంలో మరణ హెూమం చేస్తుందని హెచ్చరించారు. ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్కడ ఉన్న ఖనిజ సంపద కార్పోరేట్ వారికి అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ పేరిట మారణ హెూమం సృష్టిస్తుందని పేర్కొన్నారు, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు జరపాలని పిలుపునిచ్చారు కర్రిగుట్టల ప్రాంతాల్లో మొహరించిన సాయుధ బలగాలను వెంటనే ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లతో మే 9న జిల్లా కేంద్రంలో ర్యాలీ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి, సమ్మెట రాజమౌళి, భాస్కర్ రెడ్డి, రామ్మోహన్, పెరుగు కుమార్, దుడ్డేల రామ్మూర్తి, దేశ పల్లి నవీన్, బండపల్లి వెంకటేశ్వర్లు, బిక్షపతి,చింతకుంట్ల వెంకన్న, కట్లోజు పాండురంగ చారి, వరిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోహింగ్యాలు భారత్ నుంచి తిరిగి వెళ్లిపోవాలి

- మోత్కూర్ బిజెపి మండల్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు, మోత్కూర్ పోలీస్ స్టేషన్‌కుమెమోరాండం ఇచ్చిన బిజెపి నాయకులు







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో వివిధ ప్రాంతాల నుండి, వివిధ దేశాల నుండి వచ్చి అక్రమంగా మదర్సాలలో మరియు రద్దీ కూడళ్ళలో నివాసం ఏర్పాటు చేసుకున్న వ్యక్తులను గుర్తించి, వారి ప్రాంతాలకు వారిని పంపించటం కోసం తహసీల్దార్ మరియు ఎస్సైకి ఇచ్చిన వినతిపత్రం ద్వారా తెలిపారు. ప్రస్తుతం పెహల్గాంలో అమాయక యాత్రికులపై జరిగిన మారణకాండ విషయములో భారతదేశ ప్రభుత్వం అక్రమంగా పాకిస్తాన్ మరియు రొహింగ్యాలను దేశం విడిచి వెళ్ళాలని ఆదేశించినది. అయినా కూడా కొంతమంది అక్రమంగా భారతదేశంలో నివసిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈక్రమంలో మోత్కూర్ మండలంలో కూడా ఉపాధి పేరుతో మేస్త్రి, కూలీలుగా సుమారు 4000 వేల నుండి 5000 వేల వరకు అక్రమంగా మదర్సాలలో మరియు వివిధ రద్దీ కూడళ్లలో నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్నారు. కావున వారిని గుర్తించి వెంటనే వారి వారి ప్రాంతాలకు పంపే విధంగా తక్షణ చర్యలు గైకొని, వారి నుండి ఉన్న ప్రమాదాలు, ముప్పు నుండి అమాయకులను కాపాడి మోత్కూరు ప్రాంత వాసులను కాపాడగలరని తహసీల్దార్ కు ఎస్సైకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్,జిల్లా నాయకులు మోత్కూరు మండల ఇంచార్జ్ ఏనుగు జితేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, వేముల దశరథ, పైళ్ల సతీష్, నాయిని ఉపేందర్, జినుకల దశరథ, పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంపు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే.6:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు జిల్లాలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సమ్మర్ క్యాప్స్ కు స్పోర్ట్స్ మెటీరియల్ పంపటం జరిగింది. అందులో మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అట్టి స్పోర్ట్స్ మెటీరియల్ ను ఇనుగుర్తి క్యాంపుకు వాలీబాల్, గార్ల క్యాంపుకు బాస్కెట్ బాల్ స్పోర్ట్స్ మెటీరియల్ క్యాంప్ ఇంచార్జ్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడాదికారి జ్యోతి, క్యాంప్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళ మృతి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 6:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు లెనిన్ నగర్ కు చెందిన తునికి అమరావతి అనే మహిళ సోమవారం రాత్రి వడదెబ్బతో మృతి చెందడం జరిగింది. 40 సంవత్సరాలు గల మహిళ మృతితో ఏరియా దుక్క సాగరమైంది. వడదెబ్బతో మృతి చెందిన మహిళకు భర్త తునికి సుధాకర్,కూతురు తునికి శ్రీలత ఉన్నారు, నిరుపేద రాలైన అమరావతి వడదెబ్బతో మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వం ఆదుకోవాలని భర్త తునికి సుధాకర్ కూతురు తునికి శ్రీలత తెలిపారు.

# వెలిమినేటి శంకరయ్యకీ ఎల్వోసి అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి శంకరయ్య ఇటీవల పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి సహకారంతో 3,00,000 రూపాయలు ఎల్ వో సి చెక్కు వారి కుమారుడైన ఎలిమినేటి రాముకు మంగళవారం రోజున అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి నరసింహారెడ్డి, మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య, ఆవుల సత్యనారాయణ, పోలేపాక యాదయ్య, విష్ణుమూర్తి, ఆవుల అంజయ్య, బుర్ర మల్లేశా, బత్తిని వెంకటేష్, మర్రి నాగరాజు, జనుకల ఉదేష్, వేముల ఎట్టయ్య, మీసాల మచ్చగిరి, కసర బోయిన అంజయ్య, బైండ్ల అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన మద్దెల నరసయ్య అనే పాడి రైతు మరణించగా ఆయన భార్య అంజమ్మకు నార్ముల్ మదర్ డైరీ యూనియన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవపురం పాల సంఘం అధ్యక్షులు బండ మల్లేష్, మంతపురి పాల సంఘం అధ్యక్షులు పసుల సతీష్ రెడ్డి, ఆలేరు పాల కేంద్ర మేనేజర్ ఎం. సత్యనారాయణ, ఫీల్డ్ సూపర్వైజర్ ఈ. ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమకారుల మండల సంఘం ఎన్నిక

**తొలి అక్షరం/నరసింహుల పేట మే 06:** తెలంగాణ ఉద్యకారుల కలిసి జిల్లా బాడీ ఆదేశానుసారం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఏ పార్టీకి సంభందం రేగుంట. only ఉద్యమకారుల బాడీ కలిస ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సన్నిధిలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల మండల సంఘం నూతన.అధ్యక్షులు బానోత్ లాలూ.ఉపాధ్యక్షులు : సమ్మెట సమ్మెయ్య గౌడ్. ఓర్సు సోమయ్యప్రధాన కార్యదర్శి చిర్ర ఉపేందర్కార్యదర్శి దూరు శ్రీపాల్.జట్టి బిక్షం.కోశాధికారి మెరుగు గుట్టయ్య.కార్యవర్గ సభ్యులు:కొమిరె ఉపేందర్.జంపాల లెనిన్,బానోత్ రమేష్, చవ్వా వెంకటేష్, నీలం అంబరీష్, 5.కొండ్రరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, .బానోత్ శంకర్, .బానోత్ శ్రీను... తోపాటు ఎన్నుకోవడం జరిగింది

## చెక్ డ్యామ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పల పహాడ్ గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి, బిక్కెరు వాగులో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగూడెం గ్రామానికి చెందిన మల్లీశ్వరీ వివాహానికి ఆర్థిక సహాయం

### - అందచేసీన బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన ఎంద్రు వెంకటమ్మ కీ"శే"యాదగిరి కుమార్తె మల్లీశ్వరీ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత ఆర్థిక సహాయాన్ని వివాహ కనుకగా అందజేసారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపిన గజరాజు కాశీనాథ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నియమించి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు భాస్కర్, కార్యవర్గ సభ్యులు పడాల శీను, వట్టిపల్లి శీను, రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, బొట్టు అబ్బయ్య, బొట్టు కృష్ణ, గుజ్జ సోమ నరసయ్య, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారి సత్యనారాయణ, ఆత్మకూరు(ఎం)మండలం క్రియాశీలక సభ్యులు, భూత్ అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్.

## దాట్ల హైస్కూల్ లో ప్రారంభమైన సమ్మర్ క్యాంపు: హెచ్ ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య




**తొలి అక్షరం/దంతాలపల్లి మే 06:** మంగళవారం రోజు మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమ్మర్ క్యాంపు ప్రారంభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ఆర్ డి ఓ.టి గణేష్ ముఖ్య అతిధిగా ఈనాటి క్యాంపు సమావేశం ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి హెచ్ ఎమ్ మాట్లాడుతూ పిల్లలు సృజనాత్మకంగా మానసికంగా, శారీరకంగా ఎదగడానికి ,కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడానికి ఉపయోగ పడుతుందని వివరించారు. అనంతరం ఆర్ డి ఓ మాట్లాడుతూ బావిభారత పౌరులైన మీరు ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావంతో ఉండాలని, గురువులు చెప్పే పాఠాలు చక్కగా విని మీ తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని వివరించారు. ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్,రోషిణి, యాక స్వామి, మాధవి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై మాట మార్చిన ముఖ్యమంత్రి

- **ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలి**
- **తక్షణమే జెఎసి తో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరపాలి**



**తొలి అక్షరం/మరిపెడ మే 6:** ఓ ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి దీంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మండలాల ఉద్యోగ సంఘాల నాయకులు లీడర్లు విచారణ వ్యక్తం చేస్తూ ఉద్యోగులు బోనసులు అడగట్లేదు సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమనట్లేదని మాకు రావాల్సిన డిఎలు ప్రకటించాలని,మేము దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములే అవసరానికి మాకు ఇవ్వమని అడుగుతున్నామని మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైరైన ఉద్యోగులకి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 14 నెలలుగా ఎదురుచూస్తున్నారని అవి ఈ ఆర్థిక సంవత్సరంలో క్లియర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరమని అన్నారు.ముఖ్యమంత్రి హోదాలో ఉండి చర్చలు సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప కుటుంబం అంటూనే ఉద్యోగులను బజార్న పడేయడం సమంజసం కాదని అన్నారు.అక్టోబర్ 24 న జెఎసి ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రిగారు మూడు గంటల పాటు సమస్యలన్నీ ఓపికగా విన్నారని ఆర్థికేతర అంశాల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీని నియమిస్తామని, ఆర్థిక పరమైన అంశాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని చెప్పారని ఆరు నెలలు గడుస్తున్నా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమే జరగలేదని జెఎసి ఇచ్చిన 57 డిమాండ్లలో 45 ఆర్థికేతర లేదా స్వల్ప ఆర్థిక భారం కలిగినవే ఉన్నాయని ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే కాబినెట్ సబ్ కమిటీ లేదా ముఖ్యమంత్రి గారు జెఎసి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో విశ్వాసం నిలుపుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ పిఆర్టీయూ బాధ్యులు వెరమరెడ్డి నర్సిరెడ్డి,దోమల లింగన్న,గండి కరుణాకర్, యాదగిరి,భరత్,హరి,వెంకటేశ్వర్లు,రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలకు తప్పని కన్నీరు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో,పిఎసిఎస్ సెంటర్లలో మరియు ఐకెపి సెంటర్ల ద్వారా ప్రభుత్వం రైతన్నల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మరియు రైస్ మిల్లు యాజమానులు బస్తాకు ఒక్క కిలో నుండి రెండు కిలోలు తరుగు పెరుతో కోతలు విదించటంలోను అధికారులు మరియు సిబ్బంది నిర్లక్ష్యం వల్లను, అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలక రావడంతో ఆరుగాలం కష్టపడ్డ రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారు. మార్కెట్ యార్డులకు మరియు కొనుగోలు కేంద్రాలకు వచ్చే లారీఓనర్లు రైతుల దగ్గర బస్తాకు 3 రూపాయల నుంచి 5రూపాయలు అదనంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో రైతన్నలకు రైతుబంధు లేదు, రైతు భీమా లేదు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులకు సత్వర న్యాయం చేయాలని మంగళవారం రోజు భారత రాష్ట్ర సమితి ఆత్మకూరు ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అండగా ధర్నా , రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, మాజీ ఎంపిటిసి యాస కవిత, మండల సెక్రెటరీ కొండపల్లి అబ్బసాయిలు, తాజామాజీ కోరటికల్ సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, కొమ్మరాజుల శ్రీను, కోరే బీరప్ప, నాతి స్వామి,ఎలగందుల విజయ్, యువజన నాయకులు పంజాల రాజు, నాతి వినయ్, గడ్డం సతీష్, శ్రీనివాస్ రెడ్డి, లోడి మధు, మల్ల క్రాంతి, శిగ మల్లేష్ మరియు రైతన్నలు పాల్గొన్నారు.

## కేంద్రం తీసుకున్న కుల గణన, జన గణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం

- **బిజెపి మానుకోట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 06:** దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం బిజెపి మానుకోట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించడం పట్ల బిజెపి మానుకోట జిల్లా పక్షాన భారత ప్రభుత్వానికి నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్నాం అన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనల సర్వే తప్పుల తడకగా ఉందన్నారు కొంతమంది నివాసాలకు సర్వే బృందాలు వెళ్లకుండానే కుల గణన సర్వే నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే కారణంగా కొన్ని కులాలకు నష్టం జరిగిందని అన్నారు. దేశవ్యాప్త జనగణన మరియు కుల గణన సర్వే దేశవ్యాప్తంగా చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామ్ చందర్రావు డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల అధ్యక్షులు గుండ గాని భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సర రెడ్డి రాణి రెడ్డి,మండల నాయకులు దాసరి మురళి, చిన్నాల ప్రవీణ్, కారు పోతుల ఉప్పలయ్య, పద్మాకర్ రెడ్డి, ప్రవీణ్, భీష్మ, మహంకాళి సురేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని అభినందించిన యశిల్ గౌడ్

- **జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ కి చెందిన విద్యార్థినికి ఇటీవల విడుదల అయినా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎం. అక్షయను శాలువాతో సత్కరించి 10వేలు ఆర్థిక సహాయం అందజేసిన జైవైజి ఫౌండేషన్ అధినేత,సామాజికవేత్త,బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్. జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించిన విజ్ఞాన్ పాఠశాల చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థుల పైచదువుల కొరకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గృహ పట్టణ అభివృద్ధి శాఖ స్థాయి సంఘం సమావేశంలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** పార్లమెంట్లో కేంద్ర గృహ మరియు పట్టణ అభివృద్ధి శాఖ స్థాయీ సంఘం కమిటీ సమావేశంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సమావేశంలో "ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన %-% అర్బన్" పై చర్చ జరిగింది.ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లు" హౌసింగ్ పథకం గురించి ఎంపీ వివరించడం జరిగింది.ఈ పథకం మొదటి దశలో 5 లక్షల ఇళ్ల నిర్మాణ లక్ష్యంతో ప్రస్తుతం ఎంపిక దశలో ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి రూ. 1.5 లక్షలు మంజూరు చేస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలతో పోల్చితే అధికంగా,ఒక్కో యూనిట్‌కు రూ. 3.5 లక్షలు వెచ్చిస్తుంది. ముందడుగు వేస్తోంది. ఇతర రాష్ట్రాలు సగటున రూ. 1 లక్ష వరకు మాత్రమే వాటా ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలకు ఈ పథకం మరింత ఆదర్శంగా నిలవాలంటే , ఈ పథకానికి జీఎస్టీ మినహాయింపులు కల్పించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరడం జరిగింది.


## మృతురాలు మెండు స్వప్న పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపురం గ్రామానికి చెందిన బిజెపి కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి వదిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండు భాస్కర్ రెడ్డి సతీమణి మెండు స్వప్న అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పులమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, రత్నపురం బలరాం, కాయితి బాల్ రెడ్డి, దాచుపల్లి శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు, బూర్గు శేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఆలేరు నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య
- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అబ్జర్వర్ మాజీ జడ్పి చైర్మన్ ధన్వంతరి,ఇంఛార్జి డాక్టర్ అనిల్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత ఎలక్షన్స్ పై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధిలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలను, మండల పార్టీలను, బ్లాక్ అధ్యక్షులను , జిల్లా కార్యవర్గాన్ని నియమించుకొని పార్టీని ప్రతిష్టాత్మకంగా బలంగా రూపొందించాలని ఈ సమీక్ష సమావేశం నిర్వహించుకోవటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకలను గ్రామంలో ప్రతి లబ్ధిదారులకు చేరేలంటే గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉండాలన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో సైనికులుగా పనిచేసి సంస్థాగత ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా చేసుకొని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామం అభివృద్ధి ప్రదాత శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా డైమండ్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో మొగిలిపాక గ్రామం నుండి వలిగొండ వరకు సుమారు 100 మందితో బైక్ ర్యాలీ చేసి వలిగొండ ప్రభుత్వ ఆసుపత్రి మరియు రాజీవాగాంధీ చౌరస్తా దగ్గర కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి,మండల పార్టీ టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్రాజ్, మొగిలిపాక గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన భిక్షపతి,డైమండ్ యూత్ అధ్యక్షులు జడిగే స్వామి,గ్రామ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ రమేష్ ,మాజీ ఉప సర్పంచ్ నరసింహ మరియు డైమండ్ యూత్ సభ్యులు,కిరణ్ రెడ్డి అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సీఐని కలిసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్



**తొలి అక్షరం/నర్సంపేట పట్టణం మే 6:** నర్సంపేట పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి ని నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, మల్యాల సాంబమూర్తి, కుంభం కోమల్ రెడ్డి, పోనుగోటి రవీంద్ర చారి,నూనె రంజిత్, బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్,బట్టు మదన్, తండా శ్రీనాథ్,దుంకోజు మహేష్, పాల్గొన్నారు.

## గంగాభవాని విగ్రహ ప్రతిష్ట



**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** గంగమ్మ తల్లి హొమం కార్యక్రమంలో భాగంగా పురోహితులకు చిట్యాల వెంకటేశం శాస్త్రి చలమల్ల ధనుంజయ శాస్త్రి బ్రహ్మానంద స్వామి వారికి గంగ భవాని ఆలయ కమిటీ తరఫున పట్టు వస్త్ర బహుకరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ గంగాభవాని ఆలయ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల సైదులు యాదవ్ పెద్ద గొల్ల దండిగా పరమేష్ యాదవ్ సారి గొల్ల ఆవిరాల అంజయ్య యాదవ్ మాజీ ఉప సర్పంచ్ కల్లూరి నగేష్ యాదవ్ దండిగా పాండు యాదవ్ బైకాని నరసింహ యాదవ్ దూదిమెట్ల కృష్ణయ్య యాదవ్ కల్లూరి నరసింహ యాదవ్ దండిగ రమేష్ యాదవ్ మేకల మహేష్ యాదవ్ పావిరాల శివ యాదవ్ దండిగ నరసింహ యాదవ్ మేకల నరేష్ యాదవ్ పావిరల శివ యాదవ్ దండిగ మహేష్ యాదవ్ యాదవ కుల బంధువులు గంగాభవాన్ని భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటు

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కొరటికల్ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్లు పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోర బిక్షపతి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, బీఆరెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు గుప్తా, మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, నాయకులు ఎరుకల రాములు గౌడ్, మహేశ్వరం మధుసుధన్, నరకుడు బిందెల అంజయ్య, పల్సం నర్సయ్య, తాజామాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,బోడ చంద్రమౌళి, జోగు స్వామి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, చుంచు నర్సయ్య,నరుకుబిందెల అబ్బులు,వాకిటి సత్తిరెడ్డి, ఊదరి నర్సింగరావు, కుమ్మరకుంట్ల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బలమైన కార్మిక వర్గ పోరాటాల ద్వారానే మోడీ బీజేపీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను ఉపసంహారించుకుంటుంది

- గడ్డం నాగరాజు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** బలమైన కార్మిక వర్గ పోరాటాల ద్వారానే అమలు చేయ పూనుకున్న నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను మోడీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉపసంహారించుకుంటుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు అన్నారు.మంగళవారం నాడు ఆలేరు మిల్క్ డైరీ ఆవరణలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో మేడేను (వారోత్సవాల్లో భాగంగా) నిర్వహించడం జరిగింది.పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు గోదుమకుంట మహేందర్ జెండాను ఎగురవేశారు. చికాగో అమరవీరులతో పాటు కార్మికుల కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినమే మేడే నని,మేడే ఆవిర్భావమనేది చికాగో కార్మిక పోరాట యోధులు వీరోచితంగా పోరాడి,అనేక త్యాగాలు, రక్తతర్పనలతో ఏర్పడిందని,ఫలితంగా అనేక కార్మిక చట్టాలను,హక్కులను, సౌకర్యాలను సాదించుచుకున్నారని కానీ నేడు వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ మోడీ ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లుగా ముందుకు తెచ్చి అమలుకు పూనుకున్నదని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పోరాడినప్పటికి బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా కార్మికుల భవిషత్ ను అంధకారం చేసి,బడా కార్పోరేట్ కంపేనీల యాజమాన్యాల కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి పూనుకున్నదని ఆరోపించారు.ప్రజల ఆస్తులైన అనేక ఉత్పత్తులు, వనరులు ముఖ్యంగా కోట్లాది రూపాయల విలువైన అటవీ ఖనిజ సంపదను దోచిపెట్టడానికి,దేశానికి,దేశ ప్రజలకు ద్రోహం చేయడానికి తమ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూషె శ్రీశైలం, దారా భాస్కర్, కందుల ఏసు, ఏఐకేఎంఎస్ నాయకులు కళ్లెపు అడివయ్య, బేజాడి కుమార్, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీనివాస్, బర్మ బాబు, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, గడ్డం మంకయ్య, సుంచు రాములు, ఎలగందుల సిద్దులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

- తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశం పెంచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీజేయు కార్యాలయంలో జర్నలిస్టు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ, ఎలాంటి జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ నిధులు రిలీజ్ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 6:** తెలంగాణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) కింద పని చేస్తున్న సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదలయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల వేతనాలు చెల్లించేందుకు రూ.62 కోట్లు విడుదల చేసింది. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు నెలల బకాయి వేతనాలు విడుదల చేసింది. రాష్ట్రంలో ఈ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు మొత్తం 3,200 మందికి చెందిన రూ.62 కోట్ల వేతన బకాయిలు మంగళవారం విడుదల అయ్యాయి. అయితే తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే తమ జీతాలు విడుదల చేయాలని గత కొద్ది రోజులుగా వీరంతా నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన సర్కార్ నేడు ఆ పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.

## రేణికుంట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బీర్ల అయిలయ్య,వివేక్ వెంకటస్వామి




**తొలి అక్షరం/యాదాద్రిభువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి.ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్



**తొలి అక్షరం/నర్సంపేట మే 6:** నర్సంపేట నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి ని నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నర్సంపేట బీజేపీ నాయకులు నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్.ఈ కార్యక్రమంలో నర్సంపేట రూరల్ జనరల్ సెక్రెటరీ బట్టు మదన్, ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, దుంకోజు మహేష్,కార్యదర్శిలు తండా శ్రీనాథ్, పుట్ట రోహిత్, సిద్దు, సుశాంత్, సంతు తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** రామన్నపేట 33/11 కె.వి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు బుధవారం ఉదయం 6:00 నుండి ఉదయం 9 గంటల వరకు రామన్నపేట, నీర్నంల, దుబ్బాక,జనంపల్లి, గ్రామాలకు, ఐడిఈఏఎల్ ఇండస్ట్రియల్ ఫీడర్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు సహకరించగలరని రామన్నపేట విద్యుత్ శాఖ ఏఈ ఎం. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ అధినేత మాటలు ఆక్షేపనీయం ???


**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** గత ప్రభుత్వం కంటే ఎక్కువ పథకాలను అమలు పరుస్తామని సంక్షేమమే మా ఎజెండా అని పేదలను కోటీశ్వరులు చేయడమే మా లక్ష్యమని అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిన్న జరిగిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన పోలీస్ అవార్డు కార్యక్రమంలో మాట్లాడిన అంశాలు ఆయన అసహనాన్ని, అసమర్ధతను ప్రతిబింబిస్తూ ఒక దశలో ప్రభుత్వాన్ని నడపలేని అనే ఆలోచనకు వచ్చినట్లు ఆ వాక్యాలు ఆక్షేపని యంగా ఉన్నాయి. ప్రభుత్వ పెద్ద సమాజానికి దిక్సూచిగా ఉన్న వ్యక్తి మాట్లాడేటప్పుడు ఆ మాటలు యావత్ రాష్ట్రాన్ని ప్రభావితం చేస్తాయి అనేది నిజం. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలకు రెట్టింపు పథకాలు ఇస్తామని ప్రజలకు ఆశ చూపి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల నుండి రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, ఎక్కడ అప్పు పుట్టడం లేదని చెప్పడం చేతగానితనానికి నిదర్శనం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూస్తే టిఆర్ఎస్ కంటే సుదీర్ఘమైనది అనుభవపూర్వకమైనది. ప్రతిపక్ష హోదా నుండి అధికారపక్ష హోదాకు వచ్చిన పార్టీ గత పది సంవత్సరాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తులు కేవలం అధికారం కోసమే ఉచిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి చేయలేక అప్పులపాలని అప్పు పుట్టడం లేదని దాటవేసే ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ఎన్నికల్లో 2000 పింఛన్లు 4000 చేస్తామన్నప్పుడు, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం అన్నప్పుడు, మహిళలకు నెలకు 2500 ఆర్థిక సాయం అన్నప్పుడు, 2 లక్షల రుణమాఫీ రైతులకు అన్నప్పుడు, పేద విద్యార్థులకు ఉచిత స్కూటీ, కౌలు రైతులకు సంవత్సరానికి 10000 ఈ విధంగా చెప్పుకుంటూ పోతే లెక్కకులేని అక్కరకు రాని ఎన్నో హామీలను ప్రకటించినప్పుడు ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా. లేకుంటే ప్రజలను మోసం చేసి అధికారం చేసి కించుకోవాలని ఆలోచన తప్ప మరేమీ లేనట్లే కనిపిస్తుంది. అంతేకాకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఉద్యోగ సంఘాలను ఉద్యమంలో తమ యొక్క అమూల్యమైన పాత్రను పోషించినటువంటి నాయకులను ఉద్యోగ సోదరులను



విశ్లేషణ కూనూరు శ్రీనివాస్ గౌడ్

కించపరిచినట్టు మాట్లాడ%శీ% కడు శోచనీయం ఆక్షేపనియం. అసహనంతో తనను కోసిన రూపాయి రాదని, ఎక్కడ అప్పు పుట్టడం లేదని, ఢిల్లీలో తెలంగాణ నేతలను నాయకులను దొంగల్లా చూస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పడం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయటమే అవుతుంది. నెలకు వివిధ రూపాల్లో సుమారు 18 వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం దాని తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకొని ఉచిత ఉచిత ఉచితలను క్రమబద్ధంగా తగ్గించుకుంటూ పాలనను గాడిలో పెట్టాల్సిందే. అంతేకాకుండా ముఖ్యంగా రాష్ట్రానికి ఆదాయ వనరుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్ని హైడ్రా పేరుతో ఉపగల్చుడం తద్వారా ఎక్సైజ్ శాఖ ఆదాయం తగ్గి రాష్ట్ర ఆదాయానికి గండి పడ్డది అనేది జగమెరిగిన సత్యం. కేవలం అధికారం కోసం అరుర్లు చాస్తూ అనవసరమైన పథకాలను సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాళి తీసేది నాయకులు వారి పదవుల కోసం మాత్రమే అది ఎవరికైనా ఏ పార్టీకైనా వర్తిస్తుంది. అంతేకాకుండా అవకాశం ఉన్న ప్రతి దగ్గర ప్రభుత్వం ఖర్చులు తగ్గించుకుంటూ కొన్ని పథకాలను కచ్చితంగా రద్దు చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఈ మధ్యనే సుప్రీంకోర్టులో టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం న్ని దాఖలు చేయడం జరిగింది. దీని ప్రకారం ఏ ప్రభుత్వాలు అయినా ఉచిత పథకాలు ప్రకటించేటప్పుడు, అమలుపరిచినప్పుడు కచ్చితంగా ఉచితాలను పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రజలే ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నందున ఉచితం అనేది లేకుండా భవిష్యత్తులో చేయాలనేది సుప్రీంకోర్టు సూచన. దీన్ని అన్ని రాష్ట్రాలు అమలుపరుస్తూ ప్రజలకు కేవలం ఉచిత విద్య, వైద్యం అందిస్తే అన్ని అందించినట్లేనని భావిస్తూ ప్రజలే వీటి ద్వారానైతిక ,ఆర్థిక ,అభివృద్ధి జరుగుతుంది. ఇంకా మూడు సంవత్సరాల కాలం ఉన్న ప్రజా ప్రభుత్వం అప్పుడే అసహనాన్ని అసమర్ధతను ప్రకటించకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తూ సంపూర్ణ ఐదేళ్ల కాలం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని మంచి పాలన చేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని ఆకాంక్షిద్దాం. ముఖ్యమంత్రి అప్పు పుట్టడం లేదని, ఢిల్లీలో దొంగల్లా చూస్తున్నారని అనడం కాదు ఆక్షేపణీయం అసందర్భం కూడా. ఎందుకంటే ముఖ్యమంత్రి స్థాయిలో గంభీరంగా వ్యవహరిస్తూ ప్రణాళిక బద్ధంగా ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ, రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది. కేవలం ఎన్నికల ముందు హామీలు గుప్పిస్తూ తర్వాత లోటు బడ్జెట్ అని రాష్ట్రం అప్పుల కుప్పలు అయిందని చెప్పడం తగదు. ఇట్లాంటి వ్యాఖ్యల వల్ల బ్యాంకర్లు గాని ,కేంద్ర సంస్థలు గాని ఫైనాన్స్ గాని, వెనక్కి తగ్గుతారు తప్ప మరి ఏ ఉపయోగముండదు .ఈ రాష్ట్ర అప్పుఅయినా, ఆదాయమైన ,చివరగా బాధ్యులు మోయాల్సింది. ప్రజలే పన్నుల రూపంలో వారు క ట్టి డబ్బులే ఆదాయాన్ని సమకూరుస్తాయి .అప్పులకు వడ్డీలు కానీ అప్పులు తీర్చడం కానీ జరుగుతుంది. దేశ విదేశాల నుండి వచ్చేటువంటి పెట్టుబడులు పెట్టే కంపెనీలు కూడా వెనుక పట్టు పడతాయి.

## ఆత్మహత్య చేసుకొని వ్యక్తి మృతి



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 06:** మండల కేంద్రంలో చెందిన మీసేవ సెంటర్ నిర్వాకుడు గంద్రాతి విద్యాసాగర్( 29) సిరోలు మండలం సి కొత్తూరుకు చెందిన విద్యాసాగర్ నర్సింహులపేట లో మీసేవ సెంటర్ నడిపిస్తున్నారు మీసేవ సెంటర్ సరిగా నడకపోవడంతో అప్పులు ఎక్కువై సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి తల్లి శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ మంగళవారంతెలిపారు.

## మద్యం షాపులో చోరీ



**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** చిట్యాల గ్రామానికి చెందినా కోనేటి ఎల్లయ్య తండ్రి రాములు గత సంవత్సరం నుండి రామన్నపేట లో బస్ స్టాండ్ దగ్గర ఉన్న లక్ష్మి వైన్స్ ను నడుపుతున్నాడు. తేది 05.05.2025 రోజు రాత్రి 10.00 గంటల సమయం లో క్యాస్ కౌంటర్ లో రెండు రోజులుగా అమ్మిన మద్యం డబ్బులను పెట్టి తాళ్ళం వేసి ఇంటికి వెళ్ళిపోగా మరసటి రోజు తేది 06.05.2025 రోజు ఉదయం అందజ 10.00 గంటల సమయం లో వైన్ షాపు ఓపెన్ చేసి చూడగా ఆ మొత్తం అమౌంట్ కనబడ లేదు కౌంటర్ వెనుక వైపు ఉన్న రూం లోకి వెళ్లి చూడగా ఆ రూం యొక్క వెంటి లేటర్ ను పగులగొట్టి ఉన్నది ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వైన్ షాపు లోకి వచ్చి క్యాష్ కౌంటర్ లో ఉన్న డబ్బులను తీసుకోని తీసుకోని వెళ్లి పాయినారు అని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్సై పి. మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు. క్యాష్ కౌంటర్ లో ఉన్న డబ్బుల వివరాలు తెలియవలిసి ఉన్నది.

## మత్స్యకారుల కలిసి డిఎఫ్ఓని కలిసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/నర్సంపేట మే 6:** నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు మత్స్యకారులతో కలిసి డీఎఫ్ఓ ని కలిసి వినతి పత్రాన్ని అందించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఖానాపూర్ మండలానికి చెందిన పాకాల సరస్సులో 12 గ్రామాలకు సంబంధించిన దాదాపు 200 కుటుంబాలు తమ కులవృత్తిగా చేపలను పట్టుకొని జీవన ఉపాధి పొందుతున్నారని, గత 10రోజుల క్రితం పాకాల సరస్సులో చేపలను పడుతున్న మత్స్యకారుల వలలను స్థానిక డిఎఫ్ఓ వరంగల్ ఆదేశాల మేరకు వలలను ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం జరిగిందని,చేపలను పట్టే వలలను పట్టుకపోవడం వలన మత్స్యకారులు వారి ఉపాధిని కోల్పోవడం జరుగుతుందని విషయాన్ని డీఎఫ్ఓ కి వివరించడం జరిగిందన్నారు,గతంలో మాదిరిగానే వారికి కేటాయించిన హద్దుల ప్రకారం వలలు వేసి చేపలు పట్టుకొని అవకాశాన్ని కల్పించాలని కోవడం జరిగిందని సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ వరంగల్ మత్స్యకారులకు గతంలో మాదిరిగాని చేపలను పట్టుకొనే అవకాశాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్ శ్రీను,అల్లోరు, లక్ష్మినారాయణ,రమేష్, రాజేందర్, వెంకన్న,రమేష్,రాజు,యాకన్న, రవి,మల్సుర్,శ్యాంరాజ్, శేఖర్, వెంకటేష్, జితేందర్, వెంకన్న, రాజయ్య,కార్తీక్, బిక్షపతి, సారంగం, సారంగం,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన నర్సంపేట సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజ్‌కి ఘన సన్మానం

- శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు



**తొలి అక్షరం/నర్సంపేట మే 6:** నర్సంపేట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలు నుండి మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ గా సేవలందిస్తున్న నాగరాజ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పొందినందుకు చాలా ఆనందం వ్యక్తపరుస్తూ నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందంతో కలిసి శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్.బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, మల్యాల సాంబమూర్తి, కుంభం కోమల్ రెడ్డి, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్, బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్, బట్టు మదన్, తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జరుగుతున్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అదేవిధంగా మెయిన్ రోడ్డు నుండి అంగడి వరకూ రోడ్డు మధ్య నుంచి ఇరు ప్రక్కల 18,18 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి అని కాంట్రాక్టర్లను మరియు అధికారులను ఆదేశించడం జరిగింది.



## త్రాగునీరు సరఫరా,ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, అమలుపై సమీక్షా సమావేశం



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 6:** మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి,లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు సరఫరా, రాజీవ్ యువ వికాసం పథకం తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయతీ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు తీసుకున్న సూచనలు నిబంధనల ప్రకారం సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్ లిస్ట్ ప్రకారం సరి చూసుకోవాలన్నారు. జిల్లాలో వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్న చోట స్థానిక వాటర్ సోర్సెస్లను వాటర్ ట్యాంకర్లను హైర్ చేసుకుని



వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, నీరువృధా కాకుండా చూసుకోవాలన్నారు.ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వాటర్, ఓవర్ హెడ్ ట్యాంకర్లు ద్వారా క్లోరినేషన్ చేసి నీరు సరఫరా చేయాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో మిషన్ భగీరథ నీరు ఓపెన్ వెల్స్ నల్లా ద్వారా వచ్చే నీరు వృధా కాకుండా వాటర్ మెన్ ల ద్వారా నిరంత పర్యవేక్షణ చేయాలన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎస్బీఎం ) నిధుల ద్వారా గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో టాయిలెట్స్, ఇంకుడు గుంతలు, నిర్మించాలని, ప్రభుత్వ సంస్థలలో అవసరం ఉన్న చోట్ల కమ్యూనిటీ సోక్పిట్స్ , జిల్లాలోని కొత్త గ్రామపంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్స్ నిర్మాణం కోసం ప్రతి పదాలను పంపాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా చేపట్టే ప్రతీ కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధికారులు నరసింహ స్వామి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, హౌజింగ్ పిడి రాజయ్య, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ , మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, డిఈ ఉంపేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీఓలు , తదితరులు పాల్గొన్నారు.




# గాలి వానకి కూలిన చెట్టును తీసిన నాధుడే లేడు...

- పట్టింపులేని సంబంధిత అధికారి
- పల్లె రోడ్డు మార్గాలపై నిర్లక్ష్య వైఖరి

**తొలిఅక్షరం/చెన్నారావుపేట మే 6:** మండల కేంద్రంలోని స్థానిక, లింగగిరి గ్రామంలో నర్సంపేట నెక్కొండ వయా సూరిపెల్లిరోడ్డు మార్గంలో ఆదివారం అర్ధరాత్రి గాలి వానకు విరిగిన చెట్టు రోడ్డుకు అడ్డంగా పడి ఉంటే సంబంధిత అధికారులు సోమవారం సాయంత్రం వరకు కూడా దానిని తొలగించని వైనం అటువైపుగా ప్రయాణం చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అసలే రోడ్డును కంకర పోసి వదిలేశారు ఇదివరకే చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు అంతేకాకుండా అధికారుల నిర్లక్ష్యంతో మరింత ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికులు వాపోతున్నారు కాబట్టి ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు రోడ్డుపై గల చెట్టును తొలగించాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని వేడుకుంటున్నారు.

# ముస్లింల సంప్రదాయాలతో నిర్వహించే ఆధ్యాత్మిక ఉత్సవాలే ఉర్సు ఉత్సవాలు

- బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్
- ఉప్పరిగడ్డ తండా మక్తలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు




**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మే 06:** ముస్లింల సంస్కృతి, సంప్రదాయాలతో ఆధ్యాత్మికంగా నిర్వహించే ఉత్సవాలే ఉర్సు ఉత్సవాలని బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం ఉప్పరిగడ్డ తండా గ్రామపంచాయతీ మక్తలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలలో ఆయన పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఉర్సు ఉత్సవాలు హిందూ, ముస్లింలు సమరస్యంగా జరుపుకుంటారని చెప్పారు. తెలంగాణ, రాయలసీమ వంటి ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలు వరుస ఉత్సవాల్లో పాల్గొని మొక్కలు తీర్చుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ సుమిత్రా చందు నాయక్, నాయకులు వీరేశం గుప్తా, మోబిన్ ఘోరీ, రవి గౌడ్, నగరం శ్రీను, బాలరాజు, భోజ్యా, జహంగీర్, ఖాజా, ఆలీం పాష, సత్తార్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకి అందుబాటులో ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్య సేవలు

- మండల వైద్యాధికారి ఎన్. సందీప్





**తొలి అక్షరం/ మహాముత్తారం : మే 6:** మహాముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మండల వైద్య అధికారి ఎన్. సందీప్ తెలిపారు. పాముకాటుకు, తేలు కాటుకు, కుక్క కాటుకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, దమ్ము, టీబీ, షుగర్, లో బిపి, హై బీపీ, గ్యాస్ ట్రబుల్ అన్ని రకాల రోగులకు మందులు ఇవ్వబడునన్నారు. అదేవిధంగా అన్ని రకాల టెస్టులు అందుబాటులో ఉందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# నెక్కొండ మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాంపల్లి రాజగోపాల్ నియామకం



**తొలి అక్షరం/నెక్కొండ మే 6:** మండల కేంద్రంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన రాంపల్లి రాజగోపాల్ కు నెక్కొండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నియమించడం జరిగింది.అలంకానిపేట గ్రామానికి చెందిన రాంపల్లి రాజగోపాల్ గతంలో విద్యార్థి దశ బిజెపి అనుబంధ విద్యార్థి సంస్థైన ఏబీవీపీ మహబూబా బాద్ డివిజన్ కార్యదర్శిగా పనిచేసారు. 1999 నుండి బిజెపిలో పనిచేస్తున్నారు, రాజగోపాల్ ఎంతో పట్టుదలతో బిజెపి పార్టీ నమ్మకంగా పనిచేస్తూ ఇన్ని సంవత్సరాలకు రాజగోపాల్ కు సరైన గుర్తింపు రావడం చాలా సంతోషకరమని అంటున్నారు.ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ..నెక్కొండ మండలం ప్రధాన కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించినటువంటి వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు,గంట రవికుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్, నెక్కొండ మండల నాయకులకు,జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు..పార్టీ ఆదేశం సారంగా నాకు ఇచ్చినటువంటి. ఇట్టి బాధ్యతలను భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నేను ఎల్లవేళలా పార్టీ పెరుగుదల కు కృషి చేస్తామని నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారని నా పై పట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





**తొలి అక్షరం/కొందుర్గు, ఏప్రిల్ 06:** భూభారతితో రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్, ఉత్తరాస్ పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు భూ సమస్యల గురించి రైతులు ఇస్తున్న అర్జీలను స్వీకరించి వివరాలు తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో రూపాయలు 6 లక్షల 30,000 రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను కలెక్టర్ , ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. అంతకుముందు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత తాసిల్దారులు రమేష్ కుమార్, జగదీశ్వర్ , మండలపార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్ , గోవర్ధన్ గౌడ్ ,మల్లేష్ గౌడ్ , జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి కేంద్రం అండ

- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 06:** షాద్ నగర్ మున్సిపాలిటీలో గల వివిధ కాలనీలలోని రేషన్ షాపులను సందర్శించి లబ్ధిదారులకు అందిస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా గడిచిన ఐదేళ్లు రాబోవు మరో ఐదేళ్లు ఉచిత రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన బిజెపి షాద్ నగర్ పట్టణ శాఖ ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బియ్యం ఎన్నో కోట్ల మంది పేదల కడుపు నింపడం కోసం మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ మార్కెట్లో(50) రూపాయల కిలో పలుకుతున్న సన్నబియ్యాన్ని భారత దేశంలోని అన్ని వర్గాలకు సంబంధించి వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయం అదేవిధంగా రేషన్ డీలర్లు ఇంత మంచి కార్యక్రమాన్ని మీ చేతిలో ద్వారా పేదలకు అందించే




సన్నబియ్యంలో ఎలాంటి అవతావకలు జరగకుండా నిక్కచ్చిగా పేదలకు పంపిణీ చేయాలని సూచించారు ఈ కార్యక్రమాన్ని కోవిడ్ సమయంలో విజయవంతంగా ప్రారంభించిన నరేంద్ర మోడీ గారు దేశ ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోవు మరో ఐదేళ్లతో పాటు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమం ఎంతో హర్షనీయమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కే.హరిభూషణ్ పటేల్,బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్,సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,బోయ కురుమయ్య,మల్చలం రాము,శ్రీహరి గౌడ్, ప్రధాన కార్యదర్శి జంబుల నరసింహ, పసిలోటి శ్రావణ్, సురేష్, రాజు, గట్టోజు విజయ్,ఆంజనేయులు,శంకర్, మహేందర్, రవి,మనోహర్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు దాటితే భయం.. భయం.. వెలగని వీధి దీపాలు

- పంచాయతి కార్యదర్శులు జడ ఎక్కడ..?
- అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 6:** నరసింహుల పేట మండలంలోని 22 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామంలో కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. దాంతో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.సాయంత్రం వేళన పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. గ్రామ కార్యదర్శికి తమ సమస్యలు చెప్పినప్పటికీ పంచాయతీలో నిధులు లేవని సాకు చెప్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామం లో వీధి లైట్లు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల కేంద్రంలో గత ఆరు రోజుల నుండి లక్ష్మీ నరసింహ స్వామి గుడి బజార్ హై స్కూల్ బజార్ వీధిలైట్లు వెలికపోవడంతో లేదు కొన్ని వార్డులు కూడా వీధిలైట్లు వెలగడం లేదు మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పలు సంఘాల నాయకులు మండల ప్రజలు డిమాండ్ చేశారు

# ఆలేరు మార్కెట్ యార్డును సందర్శించడానికి వచ్చిన తమిళనాడు బృందానికి స్వాగతం పలికిన మార్కెట్ చైర్పర్సన్ ఐనాల చైతన్య







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే6:** యాదాద్రి భువనగిరి జిల్లా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఆలేరు మార్కెట్ యార్డును సందర్శించడానికి వచ్చిన తమిళనాడు రాష్ట్రము ఐఎఎస్ షణ్ముఖ సుందరం మరియు వారి బృందానికి గణ స్వాగతం పలికిన ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మరియు కార్యాలయం సిబ్బంది, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఎఫ్పీఓ బృందం.తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులనుండి ధాన్యం సేకరణ మొదలుకొని రైతుల ఖాతాలో డబ్బులు జమాయ్యేవరకు ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్వహించే విధి విధానాలను తెలుసుకోవటానికి మన యాదాద్రి జిల్లాలోని ఆలేరు మార్కెట్ యార్డును ఎంచుకొని యార్డులో జిల్లా పౌరసరఫరా శాఖ వారి సహాయంతో ఎఫ్పీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాని తూర్పర పట్టే యంత్రాలను, మ్యాచర్ మిషన్లను, మరియు నూతనంగా ఏర్పాటు చేసిన మోడల్ పార్ బాయిల్డ్ యంత్రాన్ని , మరియు గోదాములను పారశీలించటం జరిగింది.

# డిగ్రీ విద్యార్థులతో చెలగాట మాడుతున్న ప్రభుత్వం

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్
- ఆందోళనలో డిగ్రీ కళాశాల యజమాన్యాలు రియంబర్స్మెంట్ రాకపోవడంతో నిరాశ



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 06:** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఫీజులు చెల్లించలేనిదే పరీక్షలు నిర్వహించమని ప్రైవేటు కాలేజీల యజమాన్యం చెప్పడంతో యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ రెండు మూడు సార్లు పరీక్షలు వాయిదా పడ్డాయని, ప్రైవేటు కాలేజీల యజమాన్యంతో యూనివర్సిటీ అధికారులు చర్చలు జరిపి డిగ్రీ పరీక్షలు వెంటనే నిర్వహించాలని, ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసిందని పరీక్షలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎలా ఉన్నత చదువులకు వెళ్లడం పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం అవుతుందని ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీల యజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పట్టింపులకు పోకుండా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ పరీక్షలు ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఆశా డేను ఘనంగా నిర్వహించారు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే6:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావుపేట వైద్యాధికారి డాక్టర్ సరోజ ఆషా డే ను ఘనంగా నిర్వహించడం జరిగినది.వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు.అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు.క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు.వైద్యాధికారులు , సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది.సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు.డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ఆరోగ్య కార్యకర్తల సమన్వయతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలని ఉన్నతమైన సేవలందించాలని కోరినారు. సఖి సిబ్బంది వారు అందించు సేవలపై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో సహకరించి అవసరమైన వారికి సేవలందించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ సరోజ పల్లె దవఖాన డాక్టర్లు , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త , సఖి సిబ్బంది స్వప్న కేస్ వర్కర్, శోభారాణి లీగల్ కౌన్సిలర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి వచ్చిన సిబ్బంది పద్మలత, మౌనిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి

- విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలి
- ఇతరులకు తోడ్పాటు అందించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే6:** విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లాలోని వెనుకబడిన తరగతుల బాలుర, బాలికల కళాశాలల వసతి గృహములలో 2024-25 సంవత్సరములో ఇంటర్మీడియెట్ చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంటర్ లో సి.హెచ్. త్రివిక్రమ్ 958/1000, కె. రేష్మ 957/1000 మార్కులు సాధించినందుకు, మెమెంటో తో పాటు ఒక్కొక్కరికీ పది వేల రూపాయిల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని,ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు.మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు.జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కె. రవిబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ జర్నలిస్ట్ సోదర... నీకు వందనం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే6:** నిజాన్ని నిర్భయంగా వ్రాసిఅవినీతి అక్రమార్కుల బండారం బయట పెట్టి...హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర నీకు వందనం.ప్రమాదం అని తెలిసినా భయపడకుండా సమాజాన్ని దోచుకునే క్యాపిటలిస్టుల బండారాన్ని బయట పెట్టి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర నీకు వందనం.అవని లో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యా లను, అకృత్యా లను,ఎండగట్టి,బయటపెట్టి జర్నలిజం విలువను ఉన్నత శిఖరానికి తీసుకొని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర నీకు వందనం.ఆకలి దప్పు లకు ఓర్చు కొని పగలనక రాతర్రనక కష్టపడి పత్రికా వ్యవస్థను ఉన్నతస్థాయి లోకి తీసుకోని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర నీకు వందనం.మానవాళి మనుగడ సాఫీగా సాగడం కోసం ప్రతి ఒక్కరిలో అంతర్గత ఆత్మ శక్తిని మేల్కొలుపుతూ హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర నీకు వందనం.



మంజుల పత్తిపాటి (కవయిత్రి)మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్.యాదాద్రి భువనగిరి జిల్లా

# తరుగుపేరిట దోపిడీని అరికట్టాలి...

- క్వింటాల్‌కు 2.5కిలోల తరుగుతో రైతుకు అన్యాయం...
- కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుల పడిగాపులు...
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎన్‌ఎచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్..

**తొలి అక్షరం/గద్వాల మల్దకల్:** తరుగుపేరిట దోపిడిని అరికట్టాలని, కొనుగోలు కేంద్రం వద్ద నిల్వ ఉంచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టి రైతుకి మేలు చేయాలని ఈరోజు మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో పీఏసీఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద తరుగు పేరిట 40 కేజీల బస్తాకు 600 గ్రాముల గన్నీ బ్యాగుల తరుగు తీయ్యాల్సి ఉండగా, కిలోన్నర వరకు తరుగు పేరిట దోపిడీ చేయడం అన్యాయమని ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. అలాగే క్వింటాల్ ధాన్యానికి హమాలి చార్జీలు వసూలు చేస్తూన్నారని, ఈ చార్జీలు రైతులపై వేయకుండా పూర్తి మొత్తానికి ప్రభుత్వమే పూర్తిగా భరించాలని తెలిపారు.వెంటనే కొనుగోలు జరపాలని, ధాన్యం అమ్మిన తర్వాత ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా కలిపి ఇవ్వాలని కోరారు. రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కావాల్సిన తాగునీరు,టెంట్లు మరియు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.రైతులు తమ పంటను వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర 20 రోజుల పాటు ఉంచిన కుడా ధాన్యాన్ని కొనకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని,తేమశాతం 17 ఉంటే వడ్లను కొనాలని ప్రభుత్వము ఒకవైపు చెబుతున్న మరోవైపు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని రైతులు కొనుగోలు కేంద్రం వద్ద నిద్రాహారాలు మాని, పడిగాపులు కాస్తూ, పందుల బెడదతో అనేక రకాలుగా అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ,రమేష్,భూపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కరీంనగర్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రత్యేక పూజలు

**తొలి అక్షరం/పెద్దపెల్లి:** కరీంనగర్ పట్టణ కేంద్రంలోని మంకమ్మతోట పరిధిలోని శ్రీశ్రీశ్రీ.భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించిన, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ..ఈ కార్యక్రమంలో కరీంనగర్ 11 వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నార్మదా నర్సన్న, చేల్లోజీ రాజు, కొత్తూరి జగన్ గౌడ్, రాజేందర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

# లేడి అఘోరీపై అత్యాచారం కేసు నమోదు



**తొలి అక్షరం/మల్దకల్:** తెలుగు రాష్ట్రాల్లో లేడి అఘోరీ సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం, జైలులో ఉన్న అఘోరీకి మరో బిగ్ షాక్ తగిలింది. తాజాగా అఘోరీపై అత్యా చారం కేసు నమోదైంది. అఘోరీ పూజల పేరుతో కొండగట్టు ఆలయానికి తీసుకెళ్లి తనపై అత్యాచారయత్నం చేసినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే, తన అకౌంట్ నుంచి రూ.3 లక్షలను బలవంతంగా టాన్స్ఫర్ చేసుకుందని.. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించినట్లు పేర్కొంది.

# అంబేడ్కర్ విగ్రహాల బహుకరన



**తొలి అక్షరం/కోరుట్ల మే 6:** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి వారి పిల్లలతో డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ విగ్రహా లను బహూకరించిన మెట్ పల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ అబ్దుల్ జాకీర్.ఇట్టి కార్యక్ర మంలో జాదవ్ రాజగోపాల్, జెట్టి లక్ష్మణ్, రమేష్ మరియు తదిత రులు పాల్గొనడం జరిగింది.

# మెట్ పల్లి మున్సిపల్‌కి ప్రోత్సాహక నిధులు మంజూరు

**తొలి అక్షరం/కోరుట్ల మే 6:** మెట్ పల్లి పట్టణంలో 90 శాతం పన్ను వసూలు చేసి ఉత్తమ ప్రతిభ కనబరి చినందుకు గాను మెట్ ప ల్లి మున్సిపా లిటీకి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్,హైదరాబాద్ ప్రో త్సాహక నిధుల క్రింద రూ" 1.50 కోట్లు మంజూరు చేశారు. అందుకుగాను కోరు ట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మెట్ పల్లి ము న్సిపాలిటీని ప్రత్యేకంగా సందర్శించి ము న్సిపల్ కమిషనర్ నీ మరియు మున్సి పల్ సిబ్బందిని సన్మానించడం జరిగి నది.జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్లలో మెట్ పల్లి మున్సిపాలిటీ ఆస్తి పన్ను వ సూలులో రాష్ట్రంలో ముందంజలో ఉ న్నందుకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్,హైదరాబాద్ చే ప్రోత్సాహక నిధులు మంజూరు అయి నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇ ట్టి నిధుల విడుదలకు కారణమైన కమి షనర్ ని,బిల్ కలెక్టర్లను ప్రత్యేకంగా అభి నందించారు. రాబోవు రోజుల్లో కూడా ఇ లాగే కష్ట పడి ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెట్ పల్లి మున్సిపాలిటీకి ప్ర త్యేక గుర్తింపు తీసుకురావాలని కోరి నారు.

